
# మృత్యువు ముంగిటలో




రంగరాజు వీధంతా గొల్లుమంది.

ఉన్నపాటున భూమి ఒక్కసారిగా కంపించినట్లయింది. కరంట్ షాక్ తగిలి పక్షి క్రింద పడితే రోద చేసుకుంటూ పక్షులన్నీ మూగుతాయి. రంగరాజు పూరి గుడిసెల్లో జనం గావుకేక పెట్టారంటే జరగరానిదేదో జరిగిందన్నమాట. సూర్యుడి వేడి కిరణాల తాకిడికి తట్టుకోలేక నులక మంచాల మీద పడుకున్నవారంతా అట్నించిటు దొర్లి నిద్ర మత్తులో తమ చుట్టూ ఏవేవో అరుపులు, గావుకేకలు వినిపించేసరికి, చివాలున లేచి జనంలో కలిశారు. రాత్రి . తాగిన మైకంలో రిక్షాల్లోనే కునుకు తీసిన వారిని కొట్టి లేపి బద్ధకం వదిలించారు. ఆడవాళ్ళు స్థానభ్రంశమైన తమ చీరల్ని రవికల్ని పట్టించుకోకుండా ఒడిలో వున్న చంటి పిల్లల్ని చంకలోకి ఎత్తుకొని మురికి కాల్వల్ని దాటుకుంటూ పరుగు లంఘించారు. ఊత లేక నడవలేని ముసలి ముతకల్ని అక్కడే వదిలేసి, అడ్డొచ్చే గేదెల్ని, ఊరకుక్కల్ని ముళ్ళ పందుల్ని, కోడి పెట్టల్ని, పుంజుల్ని, పిల్లుల్ని తన్నుకుంటూ, తోసుకుంటూ పరుగులాంటి నడకతో టీచరమ్మ ఇంటివైపు కదిలారు. ఎటు చూసినా అలజడి, అందరి ముఖాల్లో ఆందోళన, ఆవేశం. టీచరమ్మ కూతురు రత్నాన్ని ఎవరో చెరిచారట. ఎవరి నోట విన్నా అదే మాట, వినీ వినకుండా గుసగుసలు.

"ఎవరు? ఎక్కడ?"

"ఏమో రాత్రి నుంచి రత్నం కనబడలేదట." రహస్య సమాచారం అప్పుడే అందినట్లు మాట్లాడుకుంటున్నారు.


"ఎవ్వరికీ చెప్పకుండా ఎక్కడికి వెళ్ళింది?"

"ఏమో! ఏ ముదనష్టపోడి, అఘాయిత్యమో!"

తిట్లు, శాపనార్థాలు వినపడసాగాయి.

టీచరమ్మ చాలా కాలం క్రిందటే రంగరాజు గుడిసెల్లోకి అద్దెకొచ్చింది. ఆ రోజుల్లో నాలుగు తెలుగు అక్షరాలు, రెండు ఇంగ్లీషు పదాలు రంగరాజు వీధి పిల్లలకి చదువు చెప్తానని చేరింది. ఆ రోజుల్లోనే 'కుట్టి' అనే వ్యక్తి మద్రాసు నుంచి ముతక చీరలు, నేత చీరలు మూటకట్టి తెచ్చి అమ్మకాలు చేసేవాడు. వాడుక ఇచ్చినట్లే ఇచ్చి టీచరమ్మతో స్నేహం కలిపాడు. అలా అతనితోనే కలిసి కాపురం పెట్టింది. టీచరమ్మకిప్పుడు ఎనిమిదేళ్ళ కూతురు రత్నం. కుట్టి వ్యాపార రీత్యా నెలలో నాలుగుసార్లు వచ్చి గుడిసెలో కాపురం పెట్టేవాడు. రంగరాజులో అందరికీ బట్టలు అరువిచ్చి ఆప్తుడయిపోయాడు. టీచరమ్మంటే అందరికీ ఎంతో ఆప్యాయత, అభిమానం.

## [illegible] నుడి కట్టండి!



**పజిల్‌చేరవలసిన తేదీ**

**28-12-2002**

**అన్ని సమాధానాలు సరిగ్గా రాసిన వారిలో లాటరీ పద్ధతిలో ఎంపిక చేసి 5 గురికి రూ. 75/- చొప్పున అందచేస్తాము**

ఈ క్రింది కూపన్ పూర్తిచేసి దీనిని మీ జవాబుతో జతపర్చాలి.

పేరు

..................................................

చిరునామా..........................................

..................................................

..................................................

పిన్‌కోడ్ :

## ఆధారాలు:

### అడ్డం

1. తెలుగు వారి గర్వకారణం విశ్వవ్యాప్తం ఈ ఊరగాయ
4. ఈ చక్రవర్తి కూడా మంచి వంటవాడట
5. దుఃఖం ఎక్కువైతే ఇలా ఏడుస్తారట.
6. ఇది వేయడమంటే అందరికీ చెప్పడం
8. తలుపు ఇలా కొడతారు
11. లోహములకు పట్టే మురికి
12. లేలేత ఆకు
13. పోతపోసే అచ్చు తిరగబడింది

**కూర్పు : పోపూరి విశ్వనాథ్**

### నిలువు

1. చివర స్త్రీ ఉన్న పద్య భేదం చెదిరింది
2. వెక్కిరింత
3. కడుముద్దుసలులను ఈ ఆకుతో పోలుస్తారు.
7. పైకి లేచిన కడలి
9. కాటకము
10. పటా పంచలైన విసుగు

04-12-2002 (గళ్ళ) నుడి కట్టండికి లాటరీ పద్ధతిలో ఎంపికైన విజేతలు

1. **పి. హరిత, ఒంగోలు**
2. **ఎల్. ప్రత్యూష, దావణగిరి**
3. **ఆర్. శ్రీలత, గుంటూరు**
4. **వై. నర్సింగరావు,నిజాంపట్నం**
5. **సి.హెచ్. సత్యవతి, కర్నూలు**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| స | ము | దా | యిం | పు | | |
| త్తు | | వా | | సి | ల | అ |
| వ | చ | న | ము | | | ల |
| | | ల | | అ | ది | హో |
| పు | ను | ము | | ద | | క |
| డు | | | ద్దు | ను | గె | గా |
| గా | రా | బ | ము | | డ్డ | |

ఆమెకేం కష్టం వచ్చినా, తమకే వచ్చిందన్నంతగా బాధపడిపోతారు.

ఇప్పుడు కూడా తమకే ఏదో కీడు జరిగిందని తలపోసి మూకుమ్మడిగా పరామర్శకు కదిలారు.

కైలాసం జైలు నుంచి విడుదలయి నెల రోజులైనా రంగరాజు వీధికి వెళ్ళలేదు. చిల్లర దొంగతనాలకి, రౌడీయిజానికి, బ్లాక్ మార్కెట్ వ్యాపారానికి అలవాటు పడ్డ కైలాసం రంగరాజు వీధికి చెందిన వాడని ఆచూకీ తెలిస్తే పోలీసులకి అతి తేలిగ్గా చిక్కిపోవలసి వస్తుందని దూరదూరంగా ఉంటూ కార్యకలాపాల్ని కొనసాగించసాగాడు.

కైలాసం వయసు పాతికేళ్ళకు మించి వుండదు. రంగరాజు వీధిలో వున్నప్పుడే రాత్రిళ్ళు దొంగిలించిన డబ్బుతో తాగుడు, జూదం అలవాటు చేసుకున్నాడు. రాత్రిళ్ళు నిద్రపట్టే వరకూ రోడ్డు మీద తిరిగేవారిపై దౌర్జన్యం చేసి, మెడలో బంగారం గొలుసులు, డబ్బులు అన్నీ అంది పుచ్చుకుని పరారైపోయేవాడు. అప్పుడప్పుడు అనుమానం వచ్చి రంగరాజు వీధంతా గాలించే పోలీసులకి కనపడకుండా అక్కడే కైలాసాన్ని గుట్టుగా దాచి, కొంత డబ్బు, నగలు పోలీసులకి ముట్టజెప్పి తప్పించేవారు ఊరిపెద్దలు.

ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రం నాయకులకు కైలాసం అంది వచ్చే ఆపద్బాంధవుడిలా కనపడేవాడు. కిరాయికి అమ్ముడు పోయే కైలాసం మంత్రిగారు వచ్చే వేళకు రంగరాజు గుడిసెలకు నిప్పు అంటించేవాడు. అంతా దగ్ధమై, కాలి బూడిదైపోగానే తన పలుకుబడితో మంత్రిగార్ని తీసుకొచ్చి బాధితులకు ధన సహాయం ఇప్పించి కైలాసం మాత్రం అందరిలో మొనగాడనిపించుకునేవాడు. తరువాత ఈ వీధి ఓట్లన్నీ ఆ నాయకుడికే అప్పజెప్పి మొత్తం డబ్బు దోచుకునేవాడు. అలా అంచలంచలుగా కైలాసం ఎదిగి జైలు కూడా తప్పనిసరి పరిస్థితుల్లోనే ఒక ఆనవాయితీగా వెళ్ళివచ్చేవాడు.

కైలాసం జైలు నుంచి విడుదలై తిన్నగా సాగర్‌నగర్‌లో తుఫాను షెల్టర్‌లో తల దాచుకున్నాడు. కొద్ది రోజులు గడిచాక రంగరాజు వీధికి వెళ్ళాలని మనసు లాగింది. సాయంత్రం ఆ వీధికి దూరంగా వున్న ఆటస్థలంలో గట్టు మీద కూర్చున్నాడు.

అప్పుడే కొంతమంది పిల్లలు దొంగాట ఆడుతూ, గెంతుతూ కనిపించారు. అందులో ఎంతో పరిచయం వున్న రత్నాన్ని చూశాడు. ఎనిమిదేళ్ళ వయసున్న రత్నం ముఖంలో కళాకాంతులు ఇట్టే ఆకట్టుకున్నాయి. టీచరమ్మ అందచందాలు పుణికిపుచ్చుకున్నట్లు కనిపించింది.

రత్నాన్ని చూసి చాలా రోజులైంది. అరువిచ్చిన కొత్త బట్టలు తాలూకా నెలసరి వాయిదాల కోసం రత్నం ఆ వీధిలో తిరిగినప్పుడు కైలాసం ఎదురుపడి గిల్లికజ్జాలు, చిలిపి చేష్టలు చేసేవాడు. చిరుప్రాయం కావున కలివిడిగా తుళ్ళుతూ నవ్వుతూ పారిపోయేది.

ఆ చనువు మీదే కైలాసం చప్పట్లు కొట్టి, ఈల వేసినా రత్నం వినిపించుకోలేదు, చూడలేదు. అప్పుడు కొంచెం మసక వెలుతురు వుండటంతో తనని గుర్తు పట్టలేదో చప్పట్లు వినబడలేదోనని సరిపెట్టుకొని మరో రోజు ప్రయత్నిద్దామనుకున్నాడు.


మళ్ళీ రెండో రోజు అదే సమయానికొచ్చి అక్కడే కూర్చొని రత్నాన్ని చూస్తూ, చేతులూపుతూ నవ్వాడు. రత్నం అకస్మాత్తుగా చూసి, గుర్తు పట్టి బదులుగా చిన్న నవ్వు నవ్వి తన ఆటలో పడిపోయింది. కైలాసానికి రోజా అదొక దినచర్యగా మారిపోయింది. మరింత చేరువు కావాలని తినుబండారాలు అందిస్తూ రత్నాన్ని ఆకట్టుకోవడానికి ప్రయత్నించసాగాడు.

రత్నం తన తండ్రి గురించి ఆరాలు తీసింది అమాయకంగా. అదే అవకాశంగా కైలాసం రత్నాన్ని మభ్య పెడుతూ లేని ఆశలు రేకెత్తించసాగాడు.

"మా నాన్న వచ్చేటప్పుడు నాకు లంగావోణీ తెమ్మని చెప్పరా?" అని ఎంతో దీనంగా తాపత్రయ పడుతూ అడిగింది. కైలాసం నవ్వుతూ నమ్మకం కలిగేటట్లు "అలాగే నువ్వే అడుగుదువు

## అందుకే ఒప్పుకోలేదు

రవీనా టాండన్‌ను ఉత్తరాది హీరోయిన్లందరూ తెలుగులో నటిస్తున్నారు. మరి మీరు మాత్రం తెలుగులో నటించడం మానేశారెందుకు అని అడిగితే, 'ఇంతకుముందు హీరోయిన్ అంటే కేవలం హీరోలతో కలిసి పాటలు పాడటం, నాలుగు రొమేంటిక్ సీన్స్, ఎక్స్‌పోజింగ్ ఇవి తప్ప మరో రకంగా ప్రేక్షకులు ఆలోచించలేక పోయేవారు. కానీ ఇప్పుడు హీరోయిన్లకు కూడా మొగవాళ్ళను మోసం చేసే పాత్రలు లభిస్తున్నాయి. నాకు అలాంటి పాత్రలు బోలెడు లభిస్తున్నాయి అందుకు చాలా సంతోషంగా ఉంది. తెలుగు చిత్రాల్లో ఇంకా మార్పు రావలసి ఉంది. తెలుగులో ఇలాంటి ఆఫర్స్ వస్తే తప్పక చేస్తాను' అని ఏకరువు పెట్టింది.




గాని, ఫోన్లో మాట్లాడుదువు గాని" అని చెప్పాడు. అప్పుడప్పుడు ఆమె భుజాల్ని తాకడం, చేతులు వేయడం, తదేకంగా కళ్ళల్లో కళ్ళు పెట్టి వాంఛగా చూడడం చేయసాగాడు.

ఒక రోజు సాయంత్రం చీకటి పడ్డాక రత్నాన్ని తన తండ్రితో మాట్లాడడానికి టెలిఫోన్ బూత్‌కు వెళ్దామని వెంట తీసుకెళ్ళాడు. తారు రోడ్డుకు ఆవల ఎత్తైన ప్రహరీ గోడ వుంది. ఆ లోపల విశాలమైన పెద్ద ఆసుపత్రిలో ఎన్నో వార్డులున్నాయి. దానికి ఆనుకొని పెద్ద కొండ. దానిపై నర్సింగ్ క్వార్టర్స్. ఆ రోడ్డు చివరికి పోతే ప్రహరీగోడ. ఆ ప్రదేశమంతా తుమ్మ ముళ్ళ చెట్లు, ఎండిపోయిన తుంపలు, విచ్చలవిడిగా గుబురుగా పెరిగిన పొదలు, దూరంగా పాడుబడిన ఏ ఎన్ ఎం భవనం. అటువైపు దగ్గర త్రోవ వుందని మభ్యపెట్టి నడిపించాడు. రత్నం భయపడుతూ నేను రాను. నాకు భయమేస్తోంది. చీకటి బాబోయ్" అంది ముందుకు నడవడానికి మొండికేస్తూ.

"ఫరవాలేదు. గోడ దాటితే వచ్చేస్తుంది. నేనున్నాను కదా భయం లేదు" అంటూ దగ్గరగా జరిగి చేతి రుమాలు తీసి ముక్కూ, మొహం అణిచి పెట్టాడు.

కీచు గొంతుకతో పెనుగులాడింది. అశక్తురాలవతున్న రత్నాన్ని బలవంతంగా ముందుకు ఈడ్చాడు. చుట్టూ మసక చీకటి, ముళ్ళ చెట్లు, ఎండిన కంపలు, చేతికి ఒంటికి గుచ్చుకుంటూ గాయాలు పడుతున్నా లెక్క చేయకుండా రత్నాన్ని లాక్కెళ్ళాడు. అటు ప్రక్కగా ఎవరో కదులుతున్నట్లు, గమనిస్తున్నట్లు భ్రమ. ముచ్చెమటలు పట్టాయి, చేతులు కాళ్ళు సన్నగా వణకసాగాయి. ఏవో పిట్టలు ఎగిరిన రెక్కల చప్పుళ్ళు. దూరంగా ప్రహరీగోడ ఆవల బర్రున కారుల హారన్ మ్రోతలు, దారిలో కాళ్ళకి ఏదో పెద్ద బండ అడ్డు తగిలి తూలి పడ్డాడు కైలాసం. చేయి వదులు కాగానే రత్నం ముందుకు వురికింది. ఎగుడు దిగుడుగా వున్న





## రాశి లౌక్యం

భారీ అందాల సుందరి రాశి 'టూమచ్' సినిమా ద్వారా తనకు చెడ్డపేరు వచ్చిందనే నిజాన్ని ఒప్పుకుంది. అయితే అది దర్శకుడి తప్పేనని తెలిసింది. రాశిని ఇప్పుడున్న హీరోల్లో నీ కెవరంటే ఇష్టం అని అడిగితే లౌక్యంగా సమాధానమిస్తూ, తలొకరిలో తలొక రకమైన టాలెంట్ ఉంది. నాకు అందరూ ఇష్టమే అంది. ప్రస్తుతం మహేష్ సరసన నటిస్తున్న రాశికి ఎన్టీఆర్, ఉదయ్ కిరణ్, తరుణలతో నటించాలని కోరికగా ఉంది. అందుకే అందరినీ పొగుడుతూ, వారి అభిమానాన్ని పొందాలనే ప్రయత్నంలో ఉంది.

స్థలంలోకి జారింది. కైలాసం కొంచెం తమాయించుకొని కళ్ళింతలు చేసుకుని చుట్టూ చూస్తూ చేతులు చాచి వెతికాడు. ముళ్ళ కంచలు గుచ్చుకోవడంతో చేతులు వెనక్కి తీసుకున్నాడు. రత్నం కనబడలేదు. గుండెల్లో దడ క్షణ క్షణానికి ఎక్కువైంది. చేతిలో రుమాలు బిగుతుగా పట్టుకున్నాడు. అంతలో ఓ చింత చెట్టు ప్రక్క నుంచి తనని తాకినట్లు మెత్తని శరీర స్పర్శకు స్పందించి రత్నం చేతికి చిక్కిందని చేతి రుమాలును ఆమె ముఖం మీద పెట్టి అణిచి ఉక్కిరిబిక్కిరి చేశాడు. కీచు గొంతుతో మూల్గింది. ఆబగా వాటేసుకున్నాడు. కోరికతో, ఉద్రేకంతో ఊగిపోయాడు. డైనోసర్‌కి చిక్కినట్లు విలవిలలాడింది. చేతికి చిక్కినట్లు పెనవేసుకున్న తరుణంలో అలాగే క్రిందకి పడదోసి క్షణికుద్రేకాన్ని చల్లార్చుకున్నాడు. కైలాసం తన ఆచూకి ఎవ్వరికీ తెలియకూడదని మూలుగుతున్న ఆమె ముక్కు, నోటిని అదిమిపెట్టి ఊపిరి ఆడనివ్వకుండా చేసి అక్కడ్నించి పరుగున కైలాసం పలాయనం చిత్తగించాడు.

ఉదయాన్నే ఆసుపత్రి ఆవరణలోకి రంగరాజు గుడిసెల జనం హోరున గోల చేసుకుంటూ వికలమైన మనసుతో అక్కడికి చేరుకున్నారు.

టీచరమ్మ గుండె బరువై, చెరువై బావురుమంటూ రోధిస్తుంటే ఆమె చుట్టూ చేరి ఓదార్పు మాటలు పలుకుతున్నారు కొందరు. మరికొందరు జరిగిన దారుణానికి వ్యతిరేకిస్తూ శాపనార్థాలు పెడుతున్నారు.

పోలీసులు రంగప్రవేశం చేశారు.

ఆ రోజు ఉదయం తెలతెలవారుతుండగా ఆసుపత్రి దగ్గర్లో వున్న కొండపైన నర్సింగ్ హాస్టల్ కిటికీలు తెరవగానే, అస్తవ్యస్తమైన అర్ధనగ్న శరీరంతో కనిపించే దృశ్యాన్ని చూసి దిగ్భ్రమ చెంది వణకిపోయారు. కొందరు తక్షణమే స్పందించి వార్డెన్‌ను పిలిచి చూపించారు. వెంట వెంటనే ఆసుపత్రి అధికారులకు పోలీసులకు రిపోర్ట్ చేశారు.

పోలీసులు వచ్చి అంతా చూసి అమ్మాయి చనిపోయినట్లు భావించారు. నిర్ధారణ చేశారు. కాని అంతలోనే కొంచెం దూరంలో మరో అమ్మాయి అపస్మారక స్థితిలో కనిపించేసరికి ఇదేదో కుట్ర కేసులా వుందని పోలీసులు పసికట్టి ఇద్దర్నీ ఆసుపత్రికి తరలించారు.

ఈ వార్త చుట్టు ప్రక్కల అందరికీ తెలిసిపోయింది. చిలవలు పలవలుగా చెప్పుకుంటూ ఆసుపత్రి దగ్గర మూగారు. ప్రథమ చికిత్స అనంతరం పోలీసులు వైద్యుల్ని ప్రశ్నించారు.

"అపస్మారక స్థితిలో వున్న అమ్మాయికి ప్రాణ భయం లేదు. రంగిరాజు వీధిలో వుంటుందని, పేరు రత్నం అని నోట్ చేశాం. ముళ్ళ కంచెలు గుచ్చుకోవడం వలన దెబ్బలు తగిలాయి. ఆమెపై అత్యాచార ప్రయత్నం జరిగింది కాని ఎటువంటి హాని జరగలేదు. షి ఈజ్ పర్‌ఫెక్ట్ ఆల్ రైట్" అని సమాధానం చెప్పారు వైద్యులు.

"మరి ఆ రెండో అమ్మాయి మాటేమిటి?"

"సారీ టు సే, షి ఈజ్ డెడ్, కాని ఇది ఎమ్.ఎల్ సి కేస్ (బ్రూటల్లీ రేప్డ్, ఈమె మా హాస్పిటల్లో పేషంట్. ఎయిడ్స్‌తో బాధ పడుతోంది. నిన్న సాయంత్రం వార్డ్ దాటి ఆ చెట్లు వైపు వెళ్ళినట్లుంది. ఎవరో బ్రూట్, ఇన్‌హూమన్‌గా రేప్ చేసి, బలవంతంగా ఊపిరి ఆడకుండా చేసి చంపేశాడు" అని చెప్పారు వైద్యులు.

"వాడెక్కడున్నా ఇమ్మిడెయట్‌గా అరెస్ట్ చేస్తాం సార్!" ఇన్స్‌పెక్టరు ఉద్రేకంగా పలికాడు.

"ఏం లాభం లేదు. మన ఎయిడ్స్ రోగుల సంఖ్యలో మరొకటి పెరిగింది. ఆ వ్యక్తికి తెలియదు అతడిప్పుడు మృత్యువు ముంగిటలో వున్నాడని" అన్నారు వైద్యులు.

అక్కడున్న వారంతా నిర్ఘాంతపోయారు, పోలీసులతో సహా.

❀

